క్లుప్తంగా

హుండీ లెక్కింపు

నర్మెట: మండలకేంద్రంలోని కాకతీయుల కాలంనాటి అతిపురాతన శివాలయంలో శివ రాత్రి వేడుకలను శనివారం ఘనంగా నిర్వ హించి భక్తులు జాగరణ ఆచరించారు. కాగా, ఆలయ కమిటీ ఆదివారం హుండీని లెక్కించ గా రూ. 44,065 వచ్చినట్లు అధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి తెలిపారు. సభ్యులు జంగిటి అం జయ్య, జోగిపర్తి ఉపేందర్, పాతూరి శేఖర్, కొండ బాలయ్య, ప్రజ్ఞాపురం శ్రీదర్, దన్నా రపు నర్సింహారెడ్డి, బనుక అంజయ్య, కల్లూరి గణేష్ పాల్గొన్నారు.

'లందగోళెం' ప్రతిష్ఠాపన



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద ఆదివారం లందగోళెం ప్రతిష్ఠాపన చేశారు. మార్చి 13, 14 తేదీల్లో ఎల్లమ్మ పండుగ ఉన్న నేపథ్యంలో సాంప్ర దాయం ప్రకారం ఆలయ ప్రాంగణంలో లంద గోళెం ప్రతిష్ఠాపన చేయాల్సి ఉండగా దళితసా మాజిక వర్గానికి చెందిన కుల పెద్దలు రాగల్ల ఆనంద్, గట్టగల్ల మహేందర్ ఆధ్వర్యంలో లం దగోళెంను ఊరేగించారు. శివసత్తుల శిగాలతో, డోలువాయిద్యాలతో ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించారు. కులపెద్దలు రాములు, నక్క లక్ష్మయ్య, ముత్యాల జహంగీర్, కుంటి బీమయ్య, రాగల్ల సూర్యనారాయణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

స్టేషన్‌ఘన్‌పూర్: తొర్రూరు మండలం గుర్తూరు గ్రామానికి చెందిన పెంట ఐలయ్య(50) మం డలంలోని రాఘవాపూర్ వద్ద శనివారం రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. సీఐ రాఘవేందర్ తెలిపిన వివరాలు.. గుర్తూ రుకు చెందిన ఐలయ్య గ్రామానికి చెందిన కొం దరితో కలిసి కొమురవెల్లికి వివాహానికి వెళ్తు న్నాడు. ఈ క్రమంలో రాఘవాపూర్ శివారులో రోడ్డు పక్కన వాహనం ఆపి అతడు కాలకృత్యా లు తీర్చుకునేందుకు రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో హనుమకొండ నుంచి హైద రాబాద్‌కు వెళ్తున్న డీసీఎం వ్యాన్ అతడికి ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి బంధువు బోయిని రామ కృష్ణ ఫిర్యాదు మేరకు డీసీఎం డ్రైవర్ గడ్డం అశోక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు సీఐ తెలిపారు.

రైలు పట్టాలు దాటుతుండగా వ్యక్తి ..



చంద్రశేఖర్ (ఫైల్)

జనగామ: జనగామకు చెందిన ఓ వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని నాగుల కుంటకు చెందిన నారదాసు చంద్రశేఖర్(43) బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు అప్‌అం డ్ డౌన్ చేస్తున్నాడు. అక్కడే పని చేస్తూ వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. సెలవుదినం కావడంతో ఆదివారం ఇంటివద్దనే ఉన్న చంద్రశేఖర్ రాత్రి సమయం లో రైల్వేస్టేషన్ ఏరియాకు వెళ్లాడు. స్టేషన్‌లోని 2వ ప్లాట్ ఫాం దాటే క్రమంలో సికింద్రాబాద్ నుంచి కాజీపేట వైపు వెళ్తున్న చార్మినార్ ఎక్స్ ప్రెస్ ప్రమాదవశాత్తు ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలు సేకరించి, కుటుంబ సభ్యు లకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్ప త్రికి తరలించారు. చంద్రశేఖర్‌కు భార్యపద్మ, కూతురు సాక్షి, కుమారుడు అర్జున్ ఉన్నారు. బాధితులను పలువురు పరామర్శించారు.

కల్యాణ వైభవం

రఘునాథపల్లి: శ్రావణ నక్షత్రం సందర్భంగా మం డల కేంద్రంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామిపద్మావతిల కల్యాణ మహోత్స వాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆర్య వైశ్య కమిటీ ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛ రణాలతో కల్యాణం చేపట్టారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ లగిశెట్టి భిక్షపతి–బాలమణి, కన్నాయపల్లి భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పంగిడి మల్లన్న..

తరిగొప్పుల: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని మండలంలోని అబ్దుల్‌నాగారం శివారు లోని శ్రీ పంగిడి మల్లన్న కల్యాణాన్ని ఒగ్గు పూజారు లు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఒగ్గు పూజారులు భక్తి ప్రవత్తులతో వేసిన పెద్దపట్నాన్ని, స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు శనివారం రాత్రి భక్తులు అధికసంఖ్యలో ఆలయానికి చేరుకు న్నారు. సర్పంచ్ అర్జుల రమాసంపత్‌రెడ్డి, ప్రధాన పూజారులు బెల్లం పరమేశ్వర్, బెల్లం నర్సయ్య, యాదవ సంఘం కులపెద్దలు పాల్గొన్నారు.

మల్లన్న స్వామి..

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని మల్లన్న దేవాలయంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మల్లన్న స్వామి కల్యాణం కమనీయం గా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొని మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన అఖిల భారత యదవ మహాసభ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సంఘం భవన నిర్మాణానికి రూ.10 లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాంప్రసాద్, యాదవ మహాసభ జిల్లా అధ్య క్షుడు సిద్ధిరాజ్ , జిల్లా కో కన్వీనర్ రాజయ్య, పట్టణ గౌరవ అధ్యక్షుడు శేఖర్, నాయకులు ఉన్నారు.

ఘనంగా పెద్ద పట్నం

మహాశివ రాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం మండలంలోని మరిగడిలో మల్లన్న



రఘునాథపల్లి: కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

దేవాలయంలో భక్తిశ్రద్ధలతో స్వామివారికి కల్యాణం నిర్వహించారు. అనంతరం గురుస్వామి శ్రీను ఆధ్వర్యంలో పెద్దపట్నం వేశారు. సర్పంచ్ రజిత శ్రీనివాస్, భిక్షపతి, నాగరాజు, వార్డు సభ్యు లు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం..

జఫర్‌గఢ్: మహా శివరాత్రి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో శివాలయంలో శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వ హించారు. ఈ కల్యాణ మహోత్సవానికి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణం అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను రథం పై ఊరేగించారు.

మల్లికార్జునస్వామి జాతర..

తిమ్మంపేటలో మల్లికార్జున స్వామి జాతర మహో త్సవం నిర్వహించారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రతి ఏటా మూడు రోజుల పాటు నిర్వహించే జాతరను ఈ సారి కూడ ఘనం గా నిర్వహించేందుకు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేశారు. శివరాత్రి నుంచి ప్రారంభమైన జాతర ఆదివారంతో రెండో రోజుకు చేరుకుంది. ఆలయ ప్రధాన అర్చకులు పుణ్యమూర్తిశర్మ, జెడ్పీటీసీ సభ్యురాలు బేబి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

దూడల మల్లన్న కల్యాణానికి విరాళం

తమ్మడపల్లి (జి)లో ఉన్న దూడల మల్లన్న కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు వ్యవ సాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు అన్నం బ్రహ్మారెడ్డి రూ.10 వేలు విరాళంగా ఆదివారం అందజేశారు.



జఫర్‌గఢ్: తిమ్మంపేటలో మల్లికార్జునస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణం



జఫర్‌గఢ్: శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బచ్చన్నపేట మండలంలో..

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె, చిన్నరామన్ చర్ల, బచ్చన్నపేట గ్రామాల్లోని శివాలయాల్లో మహా శివరాత్రి పర్వదినాన రాత్రి వేళ శివపార్వతుల కల్యాణం జరిపించారు. ఆదివారం మండలంలోని చిన్నరామన్‌చర్లలోని శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర ఆలయంలో మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వ హించినట్లు ఆయా గ్రామాల సర్పంచ్ ఖలీల్‌బేగం ఆజామ్, ఎంపీటీసీ గుర్రాల లలితనర్సిరెడ్డి తెలిపారు. చైర్మన్ గుర్రాల కరుణాకర్‌రెడ్డి, ఉప సర్పంచ్ సిద్ధారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కరుణాక ర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



తరిగొప్పుల: పెద్దపట్నం వద్ద మొక్కులు చెల్లిస్తున్న సర్పంచ్, భక్తులు



బచ్చన్నపేట: అన్నదానం చేస్తున్న సర్పంచ్



జనగామ రూరల్: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాజ్యసభ సభ్యుడు లింగయ్య యాదవ్

తీరనున్న సాగునీటి సమస్య

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి, కొండాపూర్, శ్రీపతిపల్లికి త్వరలో సాగునీటి సమస్య తీరనుందని సాగునీటి సాధన కమిటీ కన్వీనర్, బీఆర్‌ఎస్ నియో జకవర్గం నాయకుడు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి అన్నారు. మండలంలోని శ్రీపతిపల్లిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మూడు గ్రామాలతో పాటు వేలేరు మండలంలోని గ్రామాలకు సాగు నీటిని అందించేందుకు ఈనెల 27న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రూ.130 కోట్లతో పైపు లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలి పారు. అందుకు మూడు గ్రామాల ప్రజలు, రైతులు భారీగా తరలిరావాలని అన్నారు. ఎంపీపీ సరిత బాలరాజు, రమేష్, హరీష్, నాగరాజు ఉన్నారు.

మా భూములను కాపాడండి

చిల్పూరు: మండలంలోని నష్కల్, వంగాలపల్లి గ్రామాల్లోని 143 సర్వేనంబర్‌లోని భూములను ప్రభుత్వం ఆక్రమించుకోకుండా చూసి తమను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావుకు భూ బాధితులు వినతి పత్రం అందజేశారు. మండలంలోని నష్కల్ గ్రామంలో ఆదివారం ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమం లో భాగంగా కార్నర్ సమావేశానికి హాజరైన ఆయ నకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అరూరి శ్రీనివాస్, గంటె ఉపేందర్, పాశం రవి, పాశం రాములు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.

నియామకం



జనగామ రూరల్: రాష్ట్ర కురుమ సంఘం యూత్ ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఆలేటి రాజు నియ మితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కురుమ భవన్‌లో ఆదివారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెళ్ల సంపత్ నియామక పత్రా న్ని రాజుకు అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞత తెలిపారు.

ఆలయ అభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని శ్రీ సిద్ధేశ్వరాలయ అభివృద్ధికి దాతలు మరింత సహక రించాలని గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మం డల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం బ్రహ్మోత్సవాల ముగిసిన తర్వాత ఆలయ ఈఓ చిందం వంశీతో కలిసి మాట్లాడారు. ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి రూ. కోటి నిధులు మంజూరు చేస్తా నని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రోత్సాహం తో హామీ ఇచ్చారన్నారు. అలాగే గతంలో ఆలయం లో కల్యాణ మండప నిర్మాణ దాత హుజూరాబాద్ దేశరాజుపల్లికి చెందిన విష్ణు దాస్ సదాశివరావు మరో రూ. 10 లక్షలను అభివృద్ధికి అందజేస్తానని హామీ ఇచ్చారని చెప్పారు. బ్రహ్మోత్సవాల విజయ తానికి సహకరించిన అధికారులు, నాయకులు, ఆలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాదాయ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, సిబ్బంది చల్ల రాజేందర్‌రెడ్డి, మధు, లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్ర కాష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మోసపూరిత ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

బచ్చన్నపేట: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి, లింగంపల్లి, బచ్చన్నపే టలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి అధ్యక్షతన ప్రజా గోస–బీజేపీ భరోసాపై నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో దళితబంధు ఇస్తానని కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే కమీషన్లకు అమ్ముకున్నారని అన్నారు. ప్రధాన మం త్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ప్రపంచం లో ఐదవ ఆర్థిక శక్తిగా ఎదిగి పలు దేశాలకు ఆదర్శం గా నిలిచిందన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప, అసెం బ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, నాయకులు పాల్గొన్నారు.



బచ్చన్నపేట: మాట్లాడుతున్న మనోహర్‌రెడ్డి

తెలంగాణ సమాజం కోసం ప్రత్యామ్నాయం

దేవరుప్పుల: రాచరికపు పరిపాలన కొనసాగిస్తున్న బీఆర్‌ఎస్‌ను అంతమొందిస్తూ తెలంగాణ సమాజ హితం కోసం బీజేపీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి అనివార్యమని పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సీతారాంపురం, కడవెండి, నీర్మాలలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమం సందర్భంగా పార్టీ జెం డాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. నాయ కులు రాజశేఖర్, రమేష్, సృజన్ రాజు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న సీఎం కేసీఆర్

జఫర్‌గఢ్: మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతూ సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నా రని బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ పేర్కొన్నారు. మండలంలోని తిమ్మాపూర్‌లో నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలతో రెండో సారి అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. వెంకటేష్‌యాదవ్, సురేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



అశోక్‌ను సత్కరిస్తున్న పూర్వవిద్యార్థులు

జనగామ: కలిసి చదువుకున్నారు..ఉద్యోగ వేటలో ఒకరికొకరు సహాయ పడ్డారు.. పెళ్లిళ్లు..కుటుంబ బాధ్యతలతో సప్త సముద్రాలు దాటినా.. వారి స్నేహబంధం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది. జనగామ మండలం గానుగుపహాడ్‌కు చెందిన వన మాల అశోక్ న్యూజిలాండ్‌లో బ్యాంకులో ఉద్యో గిగా పని చేస్తున్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి అశోక్ వచ్చిన సందర్భంగా పూర్వ విద్యార్థులు (మిత్రులు) పెద్ది రవీందర్, అరుగుల శ్రీనివాస్, డి.రాజేందర్, శీలం సుధాకర్, రాపోలు చక్రధర్, ఆడెపు బలరాం తదితరులు వేడుకలను నిర్వహిం చుకున్నారు. ఖండాంతరాలు దాటినా.. అశోక్ తనకు జన్మనిచ్చిన గడ్డను మరిచిపోకుండా వన మాల ఫౌండేషన్ పేరిట అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా అశోక్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి చిన్న నాటి మిత్రుడు, నిమ్స్ ఆస్పత్రి లైజన్ ఆఫీసర్, ఐకాన్ అవార్డు గ్రహీత డాక్టర్ మార్త రమేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు.. ప్రజల అగచాట్లు

- నరకాన్ని తలపిస్తున్న గ్రామాలకు వెళ్లే రహదారులు
- అడుగడుగునా గుంతలమయం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టణాలు, పల్లెల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముం దుకు సాగుతోంది. దీంతో పట్టణాలు, పల్లెల రూపు రేఖలు మారనున్నాయి. గ్రామాలకు మహర్దశ వస్తుంది అంటూ పాలకులు, అధికార పార్టీ నేతలు ఊదరగొడుతూ చెప్పే మాటలు వాస్తవానికి చాలా దూరంగా ఉన్నాయి. పట్టణ కేంద్రాల నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్లు, గ్రామాల్లో అంతర్గత రోడ్లను చూస్తే వాస్తవ పరిస్థితులు కనిపిస్తాయి. డివిజన్ కేం ద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో స్థానిక బస్టాండ్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి, రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారి కనీసం సీసీ రోడ్డుకు నోచుకోక అధ్వానంగా తయారైంది. మండలంలోని ఇప్పగూడెం నుంచి రంగరాయగూ డెం, కోమటిగూడెం రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యా యి. రోడ్లపై కంకరతేలి గుంతలు ఏర్పడినాయి. రోడ్డుపై పెద్ద గుంతలతో పలుమార్లు రోడ్డు ప్రమా దాలు జరిగి ప్రజలు గాయపడ్డారు. ఇప్పగూడెంలో అంతర్గత రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది.

పాలకుల నిర్లక్ష్యం..ప్రజలకు శాపం

రోడ్ల విషయమై పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనం వెరసి ప్రజలకు శాపంగా మారు తుంది. గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి జిల్లా వ్యాప్తం గా ఇదేతీరు ఉంది. జిల్లాలో ఏ మండలంలోనైనా అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా దర్శనమిస్తున్నాయి.



అధ్వానంగా ఉన్న కోమటిగూడెం రోడ్డు (ఫైల్)



బీటీ రోడ్డుకు నోచుకోని రఘునాథపల్లి-ఇబ్రహీంపూర్ రోడ్డు



బచ్చన్నపేట మండలం బండ నాగారం, బోనకొల్లూరు గ్రామాల మధ్య కంకరతేలిన రోడ్డు

రోడ్ల నిర్మాణానికి, మరమ్మతులకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని చెప్పే పాలకులకు వాస్తవ పరిస్థితులు కనిపించక పోవడం సిగ్గుచేటు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంతో పాటు జిల్లాలోని చిల్పూరు, రఘునాథపల్లి, పాలకుర్తి, జఫర్‌గఢ్, పాలకుర్తి, కొడ కండ్ల,బచ్చన్నపేట తదితర అన్ని మండలాల్లో అంత ర్గత రోడ్లు దుర్భరంగా ఉన్నాయి. తప్పనిసరి పరిస్థి తుల్లో ఈ రోడ్లపై ప్రయాణం చేస్తూ ప్రజలు ఇబ్బం దులుపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి రోడ్ల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్నాం..



ఇప్పగూడెం నుంచి రంగ రాయగూడెం, కోమటిగూడెం రోడ్డు పూర్తిగా గుంతలమ యంగా మారింది. ప్రతీ రోజూ ఈరోడ్డు ప్రయాణం చేస్తూ అవస్థలుపడుతున్నాం. రోడ్డుపై ప్రయా ణంతో తమ ఆరోగ్యాలు చెడిపోవడంతో పాటు వాహనాలు రిపేరుకు గురవుతున్నాయి.

- పిట్టల ధర్మయ్య, కోమటిగూడెం

ప్రయాణం నరకప్రాయం



బచ్చన్నపేట మండలం బండ నాగారం నుంచి బోనకొల్లూ రుకు వెళ్లే రోడ్డు కంకరతేలి ఉంది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకాన్ని తలపి స్తుంది. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా స్పందన లేదు. బీటీ రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలి.

- బి.యాదయ్య, బోనకొల్లూరు

రోడ్డు సమస్యను పరిష్కరించాలి



ఇప్పగూడెం నుంచి కోమటి గూడెం, కోమటిగూడెం నుం చి కంచనపల్లి వెళ్ళే రోడ్డు సమస్యను పరిష్కరించాలి. గ్రామస్తులు ప్రతీ రోజూ రోడ్డు సమస్యపై నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ విషయమై ఇప్పటికే సంబంధిత అధికారులకు తెలియజేశాం. జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్న తాధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలి.

-గూడెల్లి అశోక్, సర్పంచ్, కోమటిగూడెం

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: శివాజీ శోభాయాత్రలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు



దేవరుప్పుల: సీతారాంపురంలో శివాజీకి నివాళులర్పిస్తున్న ఆరె కులస్తులు



నర్మెటలో..

రఘునాథపల్లి/బచ్చన్నపేట/జఫర్‌గఢ్/ కొడకండ్ల /దేవరుప్పుల/నర్మెట: దేశ స్వాతంత్ర్యోద్యమంలో వీరోచిత పోరాటాలతో మొఘల్ సుల్తాన్‌ల సామ్రా జ్యాన్ని జయించిన ఛత్రపతి శివాజీ జయంతి వేడు కలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఆశయాలను నెరవేర్చాలన్నారు. పలు చోట్ల అన్నదానాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆరెకుల పెద్దలు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో శివాజీ శోభాయాత్ర

స్టేషన్‌ఘన్‌పూర్: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయం తిని పురస్కరించుకుని డివిజన్ కేంద్రంలో విశ్వహిం దూపరిషత్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం శివాజీ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు పాల్గొన్నారు.



కొడకండ్ల: రామవరంలో..

వీరేందర్‌కుమార్‌కు డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లిష్ విభాగం పరిశోధకుడు పి.వీరేందర్‌కుమార్‌కు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. లైఫ్ టూ లాంగ్వేజ్ అండ్ లాంగ్వేజ్ టూ లైఫ్ రామాచంద్ర మౌళిస్ వర్క్స్ ఇన్ ఇంగ్లిష్ ట్రాన్స్‌లేషన్ అనే అంశం పై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రం థానికి వీరేందర్‌కుమా ర్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొ ఫెసర్ మల్లారెడ్డి తెలిపారు.

శిరీషకు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం

కాకతీయ యూనివ ర్సిటీ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధకు రాలు పి.శిరీషకు ఎం ఫిల్ డిగ్రీ ప్రదానం మల్లారెడ్డి తెలిపారు. ఎంప్లాయి జాబ్ సాటిస్ఫాక్షన్ ఇన్ షీటీమ్స్ అండ్ భరోసా ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ – ఏ స్టడీ అనే అం శంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రం థానికి శిరీషకు ఎంఫిల్ డిగ్రీ ప్రదానం చేశారు. ఆ విభాగం ప్రొఫెసర్ యాదగిరిరావు పర్యవేక్షణలో ఆమె తన ఎంఫిల్ పూర్తిచేశారు.